ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 186 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 13 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

### ఈడీ, సీబీఐ సరిపోక

# ఈసీని వాడు కుంటున్నారు

దేశంలో రెండు వర్గాలను సృష్టించిన బిజెపి

కార్పొరేట్లు ధనవంతులు ఓవర్గం కాగా పేదలు గిరిజనులను బిజెపి వ్యతిరేకులుగా పరిగణిస్తున్న కేంద్రం

బిజెపి దర్శకత్వంలో సీఈసీ తప్పులు చేయకపోతే, జ్ఞానేశ్ రాజీనామాలు కోరండి

ఈసీలోని ఇద్దరు కమిషనర్లు ఎస్ఐఆర్ ప్రక్రియలోని లోపాలను వ్యతిరేకించారు.

న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 12 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలు సరిపోవన్నట్లుగా ఇప్పుడు మోదీ సర్కార్ ఎన్నికల కమిషన్‌ను (ఈసీ) కూడా దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అడ్డం పెట్టుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగించే బాధ్యతను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 1950లో ప్రజలకు ఓటు హక్కు కల్పించడానికి తీసుకొచ్చిన ఈ ప్రక్రియను, ఇప్పుడు బీజేపీ తన వ్యతిరేకుల ఓట్లను తొలగించడానికి వాడుకుంటోందని విమర్శించారు. ఈ చర్యల ద్వారా బీజేపీని వ్యతిరేకించే యువత, నిరుద్యోగులు, పేదలను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.ఈసీలోని మిగతా ఇద్దరు కమిషనర్లు ఎస్ఐఆర్ ప్రక్రియలోని లోపాలను వ్యతిరేకించారని, దీనివల్ల జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు బయటపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అలాంటి అధికారిని తొలగించడానికి ప్రధాని నరేంద్ర మోదీకి అభ్యంతరం ఎందుకని ఆయన ప్రశ్నించారు. బీజేపీ మత, ప్రాంతీయ ప్రాతిపదికన ప్రజలను విభజించి, ధనవంతులు–బీజేపీ మద్దతుదారులు ఒకవైపు, పేదలు–గిరిజనులు–బీజేపీ వ్యతిరేకులు మరోవైపు అనేలా రెండు వర్గాలుగా చూస్తోందని ఆరోపించారు.ఈ పరిస్థితిని మరో స్వాతంత్ర్య సంగ్రామంగా అభివర్ణించిన రేవంత్, రాహుల్ గాంధీ చేపట్టిన 'జ్ఞానేశ్ కుమార్ గో బ్యాక్' ఉద్యమం దేశాన్ని కాపాడుతుందని అన్నారు. గతంలో జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని రాహుల్ గాంధీ వ్యతిరేకించిన విషయాన్ని కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.



### సుప్రీంకోర్టుకు ఇండీ కూటమి నేతల

# భారీ ర్యాలీ

సీఈసీని తొలగించాలని కేరళ కాంగ్రెస్ అసెంబ్లీలో తీర్మానం

సీఈసీ పై ఆరోపణలను పిటిషన్ వేస్తే విచారణ చేపడతామని హామీ

రాహుల్ గాంధీ తరపున పిటిషన్ సమర్పించిన న్యాయవాదులు

కూటమి నేతలను కలిసేందుకు... సుప్రీం సీజేఐ నిరాకరణ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 12 (ప్రభాత ఉదయం)**

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ విపక్ష ఇండియా కూటమి దిల్లీలో చేపట్టిన ఛలో దిల్లీ – మార్చ్ ఫర్ డెమోక్రసీ' ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్ తదితర అగ్రనేతల నేతృత్వంలో వేలాది మంది కార్యకర్తలు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. కన్నాట్ ప్లేస్‌లోని బారాఖంబా జంక్షన్ నుంచి సుప్రీంకోర్టు వైపు సాగిన ఈ నిరసన ప్రదర్శనను భగవాన్ దాస్ రోడ్డు వద్ద పోలీసులు భారీ బారికేడ్లతో అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. కాంగ్రెస్ నేత కన్హయ్య కుమార్ ఏకంగా బారికేడ్ల పైకెక్కి నిరసన తెలిపారు. విద్యార్థులు, మహిళలపై ఉద్దేశపూర్వకంగానే దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు, సీజేఐ సూచన మేరకు రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అధికారికంగా నమోదైంది. విపక్ష నేతలను నేరుగా కలిసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నిరాకరించారు. ఈ వ్యవహారం ఇప్పటికే న్యాయస్థానం పరిధిలో ఉన్నందున, అధికారికంగా పిటిషన్ దాఖలు చేయాలని సూచించారు. అంతకుముందు ..మిగతా 2లో

### ప్రజల దాహం కంటే

# బీర్లే ముఖ్యమా

సింగూరు ప్రాజెక్టు నీటిని మళ్లిస్తున్నారని హరీశ్ రావు ఆరోపణ

కరెంట్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమన్న మాజీ మంత్రి

కోట్ల మంది తాగునీటి అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శ



**హైదరాబాద్, అక్టోబర్ 12 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలను పక్కనపెట్టి, బీర్ ఫ్యాక్టరీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన ప్రభుత్వం నీటి, విద్యుత్ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.సింగూరు ప్రాజెక్టు అంశాన్ని హరీశ్ రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరమ్మతుల పేరుతో ప్రాజెక్టు నుంచి 29 టీఎంసీల నీటిని ఖాళీ చేసి, పనులను అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 3 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నా, దానిని బీర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్య వల్ల హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజల తాగునీటి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాల వల్లే రాష్ట్రంలో కరెంట్ కోతలు పెరిగాయని, ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఎల్ నినో ప్రభావంపై ముందుగానే హెచ్చరికలు ఉన్నప్పటికీ, దేవాదుల, కల్వకుర్తి వద్ద నీటిని లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఇది కృత్రిమ కరవుకు దారితీసిందని దుయ్యబట్టారు. మద్యం కంపెనీలకు నీటి కొరత రాకూడదని ఎక్సైజ్ మంత్రి వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుపట్టారు.

## ఈ కార్ రేసింగ్ కేసులో నా పేరు తొలగించండి: కేటీఆర్

**హైదరాబాద్, అక్టోబర్ 12 (ప్రభాత ఉదయం)**



ఫార్ములా–ఈ కార్ రేసింగ్ కేసు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. ఫార్ములా–ఈ రేస్ నిర్వహణలో నిధుల మళ్లింపు, అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ అధికారులు దర్యాప్తు చేపట్టి చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ చార్జిషీట్‌లో తనను ఏ–1 నిందితుడిగా పేర్కొనడాన్ని కేటీఆర్ సవాల్ చేశారు.ఈ కేసుకు తనకు ఎలాంటి సంబంధం లేదని కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్‌లో పేర్కొన్నారు.

## ప్రజల కన్నీళ్లు తుడిచే అవకాశం పోలీసులకే ఉంది: డీజీపీ సీవీ ఆనంద్



తెలంగాణ పోలీస్ అకాడమీలో

112 మంది డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్

2లో..

పోలీసు యూనిఫాం ధరించడం గొప్ప అదృష్టం

నాయకత్వం, నైతిక విలువలు, సాంకేతిక పరిజ్ఞానంపై డీజీపీ దిశానిర్దేశం

నేరాల తీరు మారింది.. పోలీసింగ్ మారాలి

ప్రజలకు నిజాయతీగా, రాగద్వేషాలకు అతీతంగా సేవలందించాలి

పాసింగ్ అవుట్ పరేడ్ లో చేసిన ప్రమాణాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి

విధులు ఫిట్‌నెస్, స్మార్ట్‌నెస్ తప్పనిసరి: డీజీపీ సీవీ ఆనంద్

### ఎల్‌నినో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు

# ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉంది

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రభాత ఉదయం)**

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఎల్‌నినో ప్రభావం, భవిష్యత్తులో ఏర్పడే పరిస్థితులపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అన్ని రైతు వేదికల ద్వారా రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించింది.ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి రాష్ట్ర రైతాంగాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రపంచ వాతావరణ సంస్థ నివేదికల ప్రకారం ఎల్‌నినో ప్రభావం డిసెంబర్ నాటికి గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని, 2027 వరకు ఇలాంటి పరిస్థితులు కొనసాగవచ్చని అంచనాలు ఉన్నట్లు తెలిపారు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం కారణంగా ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని గత నాలుగు నెలలుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, జిల్లా యంత్రాంగం ద్వారా రైతులను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. సాగులో ఉన్న పంటలను కాపాడుకోవడంతో పాటు వ్యవసాయ




శాస్త్రవేత్తల సూచనల మేరకు తక్కువ నీటితో, తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలను సాగు చేయాలని అన్నారు. నీటి లభ్యత లేని ప్రాంతాల్లో పంటలు సాగు చేసి నష్టపోవద్దని, కొత్తగా నాటిన ఉద్యాన పంటలను కాపాడుకోవాలని సూచించారు. ఎల్‌నినోపై వచ్చే వదంతులను నమ్మకుండా, రైతులు, ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో వ్యవహరించి విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సహకరించాలని కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితులపై రైతులను ముందుగానే అప్రమత్తం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 15 లక్షల ఎకరాల మేర వరి సాగు విస్తీర్ణం తగ్గిందని పేర్కొన్నారు. సాగులో ఉన్న పంటలను కాపాడుకోవడంతో పాటు రబీలో పప్పుదినుసులు, నూనెగింజలు, తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. రిజర్వాయర్లు, ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.



విద్యుత్ సరఫరా, భూగర్భ జలాల లభ్యతపై వాస్తవ పరిస్థితులను రైతులకు తెలియజేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, వాతావరణ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయం, పశుసంవర్ధక శాఖల అధికారులు ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న చర్యలను వివరించారు.

**ప్రస్తుత పంటల సంరక్షణ, తాగునీటి సరఫరా, రబీ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలి**

అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగానే పంటల సాగు ప్రణాళికలు రూపొందించాలి: జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఉప్పరిగూడ రైతు వేదికలో హాజరైన రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే సాగులో ఉన్న పంటలను ..మిగతా 2లో

### ఎల్‌నినో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు

# ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉంది

**మొదటి పేజీ తరువాయి...**
కాపాడటంతో పాటు, రాబోయే రబీ సీజన్‌కు అందుబాటులో ఉన్న నీటి వనరుల ఆధారంగా పంటల సాగు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ప్రస్తుతం రైతులు సాగు చేసిన పంటలకు ఇప్పటికే పెట్టుబడులు పెట్టినందున, వాటిని సాధ్యమైనంతవరకు కాపాడి రైతులకు నష్టం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో సాగునీటి కోసం అధికంగా బోరుబావులపై ఆధారపడుతున్న నేపథ్యంలో విద్యుత్‌ను, భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం సరఫరా చేసే విద్యుత్ అందుబాటులో ఉన్న సమయంలో అవసరమైన మేరకే వినియోగిస్తూ, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. తక్కువ నీటితో ఎక్కువ ప్రయోజనం పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే వేసవి కాలం వరకు ప్రజలకు, పశువులకు తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న పాత తాగునీటి పథకాలు, బోర్లు, మోటార్లు తదితరాలను పరిశీలించి మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి ఆవాసంలో తాగునీటి వనరులను పనిచేసే స్థితిలో ఉంచాలని, పశువులకు అవసరమైన నీటి సదుపాయాలను కూడా ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.రబీ సీజన్‌లో పంటల సాగుకు సంబంధించి రైతులు తొందరపడి నిర్ణయాలు తీసుకోకుండా, తమకు అందుబాటులో ఉన్న నీటి వనరులు, బోరుబావుల నీటి మట్టాలు, సాగునీటి అవసరాలను అంచనా వేసుకొని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో సాగు చేసిన విస్తీర్ణంతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటల విస్తీర్ణాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంటే ఆ దిశగా ఆలోచించాలని తెలిపారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ, స్వల్పకాలిక పంటలను ప్రోత్సహించాలని, రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా తగిన సలహాలు అందించాలని ఆదేశించారు.

పంటలు సాగు చేయలేని పరిస్థితులు ఏర్పడిన ప్రాంతాల్లో రైతులు, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించేలా గ్రామీణ ఉపాధి పనులను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వీబీ-జీ రామ్ జీ పథకం ద్వారా గ్రామాలు, ఆవాసాల్లో నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, వర్షపు నీరు వృథాగా పోకుండా భూగర్భ జలాల పెంపునకు ఉపయోగపడే పనులను గుర్తించి చేపట్టాలని తెలిపారు. దీనివల్ల వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామీణ ప్రజలకు ఉపాధి లభించడంతో పాటు భవిష్యత్తులో నీటి లభ్యత మెరుగుపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలు, వ్యవసాయ, గ్రామీణ నీటి సరఫరా, పశు సంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేస్తూ రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ప్రాంతాల మార్కెట్ అవకాశాలను వినియోగించుకొని ఆకుకూరలు, ఇతర స్వల్పకాలిక పంటల సాగును ప్రోత్సహించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల కలిగే నష్టాలను తగ్గించేందుకు అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, ముందస్తు ప్రణాళికతో సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుజాత, డిపిఓ సురేష్ మోహన్, పిడి డీఆర్డీఏ శ్రీలత, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, మిషన్ భగీరథ అధికారి రాజేశ్వర్ రావు, పశుసంవర్ధక శాఖ అధికారి, ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కన్నీళ్లు తుడిచే అవకాశం పోలీసులకే ఉంది: డీజీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్: అక్టోబర్ 12(ప్రభాత ఉదయం)**

పోలీసు యూనిఫాం ధరించడం గొప్ప అదృష్టమని, ప్రజలకు సేవ చేయడంతోపాటు వారి ప్రాణాలను కాపాడే అరుదైన అవకాశం పోలీసు శాఖలో పనిచేసేవారికి లభిస్తుందని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల జనాభాలో సుమారు 90 వేల మందికే పోలీసు యూనిఫాం ధరించే అవకాశం ఉందని, ఇది మొత్తం జనాభాలో 0.3 శాతం మాత్రమేనని వివరించారు. ప్రతిరోజూ కనీసం 50 మంది కన్నీళ్లు తుడిచే అవకాశం పోలీసులకు ఉంటుందని పేర్కొన్నారు. నిజాయితీ, నైతిక విలువలను విస్మరించరాదని, కుల, మత, రాజకీయ రాగద్వేషాలకు అతీతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. తెలంగాణ పోలీసు అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 112 మంది డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2014 తర్వాత పూర్తిస్థాయిలో శిక్షణ ముగించుకుని బయటకు వస్తున్న తొలి డీఎస్పీ బ్యాచ్ కావడంతో దీనికి ప్రత్యేకత ఉందన్నారు. 44 వారాలపాటు చట్టాలు, దర్యాప్తు విధానాలు, ఔట్‌డోర్ శిక్షణ, క్రీడల్లో శిక్షణ పొందిన అధికారులను అభినందించారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రశంసిస్తూ, అకాడమీ అధికారులు, అధ్యాపకులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కొన్ని కారణాల వల్ల ముఖ్యమంత్రి పాసింగ్ అవుట్ పరేడ్‌కు హాజరు కాలేకపోతున్నట్లు తెలిపారని పేర్కొన్నారు.

**30 ఏళ్ల వృత్తి జీవితానికి పునాది**

పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా చేసే ప్రమాణం అధికారుల 30--35 ఏళ్ల వృత్తి జీవితానికి మార్గదర్శకంగా నిలవాలని డీజీపీ సూచించారు. రాజ్యాంగం పట్ల నిబద్ధతతో, ప్రజలకు నిజాయతీగా, రాగద్వేషాలకు అతీతంగా విధులు నిర్వహిస్తానని చేసిన ప్రమాణాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. అకాడమీలో శిక్షణ పూర్తయిన తర్వాత మరో 46 వారాలపాటు క్షేత్రస్థాయిలో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ దశలోనూ అదే శ్రద్ధ, క్రమశిక్షణ, నిజాయతీతో వ్యవహరించాలని సూచించారు. తన 35 ఏళ్ల పోలీసు అనుభవంలో నేర్చుకున్న అంశాలను గతంలో డీఎస్పీలతో నిర్వహించిన ముఖాముఖిలో వివరించానని, నాయకత్వ లక్షణాల ప్రాధాన్యాన్ని మరోసారి గుర్తుచేస్తున్నానని చెప్పారు.

**నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి: డీజీపీ**

ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మీరు నాయకులుగా ఎంపికయ్యారు.. మీ నాయకత్వ లక్షణాలను విధుల్లో నిరూపించుకోవాలని అన్నారు. ధైర్యం, దార్శనికత, నైతిక విలువలు, నిష్పాక్షికత, బృంద స్ఫూర్తి, సంభాషణ నైపుణ్యాలు, కష్టపడే తత్వం, సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆలోచనలు, వినయం.. ఈ పది లక్షణాలను ప్రతి అధికారి అలవర్చుకోవాలని సూచించారు. విధుల నిర్వహణలో నైతిక విలువలను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించరాదన్నారు.

**నేరాల తీరు మారింది.. పోలీసింగ్ మారాలి..**

తాము యూనిఫాం ధరించిన రోజుల్లో నక్సలిజం ప్రధాన సవాలుగా ఉండేదని, ఆ సమస్యను పోలీసులు సమర్థంగా ఎదుర్కొన్నారని డీజీపీ గుర్తుచేశారు. ప్రస్తుతం సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలు, రోడ్డు భద్రత, ఇతర కొత్త తరహా సవాళు



పోలీసుల ముందున్నాయని తెలిపారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పోలీసు శాఖలో సంస్థాగత మార్పులు చేపట్టామని చెప్పారు. గ్రేహౌండ్స్ తదితర విభాగాల పునర్వ్యవస్థీకరణతోపాటు ఈగల్ ఫోర్స్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో, టీజీ ఫాస్ట్, టీజీ స్పార్క్ వంటి విభాగాలను బలోపేతం చేసి కొత్త సవాళ్లను ఎదుర్కొనేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు కూడా ఈ మార్పులకు అనుగుణంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.

**ఫిట్‌నెస్, స్మార్ట్‌నెస్ తప్పనిసరి**

పోలీసు శాఖలో శారీరక దారుఢ్యం, చురుకుదనం, వృత్తిపరమైన నైపుణ్యాలు అత్యంత ముఖ్యమని డీజీపీ అన్నారు. యూనిఫాం ధరించిన తొలిరోజు ఉన్న ఉత్సాహం, క్రమశిక్షణ, ఫిట్‌నెస్ 30 ఏళ్ల తర్వాత కూడా కొనసాగాలని ఆకాంక్షించారు. పోలీసు పాసింగ్ అవుట్ పరేడ్‌లో బెల్టుపై ఉన్న హోల్ (రంధ్రం) 30 ఏళ్ల సర్వీసు పూర్తయ్యే వరకు, ఉద్యోగ విరమణ చేసేంతవరకు అలాగే ఉండాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ, సమర్థవంతమైన నాయకులుగా ఎదగాలని డీఎస్పీలకు పిలుపునిచ్చారు.

**112 సంఖ్యకు ప్రత్యేక అనుబంధం: అకాడమీ డైరెక్టర్**

తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ మాట్లాడుతూ.. 112 సంఖ్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. ప్రజల అత్యవసర సేవల కోసం తెలంగాణ పోలీసు వ్యవస్థలో 112 సేవలు అందుబాటులో ఉన్నాయని, ఇప్పుడు 112 మంది డీఎస్పీలు ప్రజా సేవలోకి అడుగుపెట్టడం విశేషమని పేర్కొన్నారు. వీరిలో 74 మంది పురుషులు, 38 మంది మహిళలు ఉన్నారు. మల్టీజోన్-1 నుంచి 51 మంది, మల్టీజోన్-2 నుంచి 61 మంది ఎంపికయ్యారు. విద్యార్హతల పరంగా 79 మంది డిగ్రీ పట్టభద్రులు, 31 మంది పీజీ పూర్తి చేసినవారు ఉన్నారు. మరో ఇద్దరిలో ఒకరు ఎంబీబీఎస్, మరొకరు బీడీఎస్ పట్టా పొందారు. ఈ బ్యాచ్‌లో గతంలో రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసినవారు 45 మంది, కేంద్ర ప్రభుత్వంలో పనిచేసినవారు 12 మంది ఉండగా.. కొత్తగా ఉద్యోగ జీవితంలోకి అడుగుపెడుతున్నవారు 55 మంది ఉన్నారు. గతంలో పోలీసు శాఖలో ఎస్సైలుగా పనిచేసిన నలుగురు ప్రస్తుతం డీఎస్పీలుగా ఎంపికయ్యారు. శిక్షణ పొందుతూనే 2026లో యూపీఎస్సీ పరీక్షల్లో జి.సృజన 55వ ర్యాంకు, డి.ప్రవీణ్‌కుమార్ 795వ ర్యాంకు సాధించడం విశేషం. ఆరు వారాల ఫౌండేషన్ శిక్షణను డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో అందించినట్లు చెప్పారు. అకాడమీ నినాదమైన నాలెడ్జ్, స్కిల్, ఆటిట్యూడ్ ఆధారంగా అధికారులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. క్షేత్రస్థాయి అనుభవం కల్పించేందుకు మేడారం జాతర, వినాయక





చవితి, ఇతర ప్రధాన కార్యక్రమాల్లో విధులు నిర్వహించే అవకాశం కల్పించామన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో, ఈగల్ వంటి విభాగాలతో శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. పోలీసుల విధి ప్రజలకు న్యాయం చేయడమేనని, వారి పనితీరును బట్టే ప్రజలు వారిని అంచనా వేస్తారని అన్నారు.

**నేహా అగర్వాల్‌కు సీఎం రివాల్వర్.....9 విభాగాల్లో ఉత్తమ ప్రతిభకు ట్రోఫీలు, పతకాలు**

పోలీస్ శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నేహా అగర్వాల్ ముఖ్యమంత్రి రివాల్వర్‌తో పాటు మరో మూడు పురస్కారాలను అందుకున్నారు. బెస్ట్ ఆల్‌రౌండ్ పెర్ఫార్మెన్స్‌కు సీఎం రివాల్వర్, రాజా బహదూర్ వెంకట రామారెడ్డి బంగారు పతకం, కోన రామచంద్రారెడ్డి స్మారక బంగారు పతకం, ఇండోర్ సబ్జెక్టుల్లో ప్రతిభకు హోంమంత్రి బేటన్ ఆమెకు లభించాయి. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి బంగారు పతకంతో పాటు రూ.5,000 నగదు బహుమతి కూడా అందుకున్నారు. ఇతర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారిలో ఔట్‌డోర్ సబ్జెక్టుల్లో ఎల్. శ్రీకాంత్ డీజీపీ ట్రోఫీ, ఫైరింగ్‌లో టి. జాకబ్ అభిషేక్ ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఫోరెన్సిక్ సైన్స్‌లో డి. చందన, క్రిమినాలజీలో చి. ఆది శేష రెడ్డి ఎన్ఐసీఎఫ్ఎస్ పతకాలు సాధించారు. దర్యాప్తులో ఉత్తమ ప్రతిభకు ఆర్. సాయి కిరణ్ రెడ్డి డైరెక్టర్ పతకాన్ని దక్కించుకున్నారు.

**చట్టాల నుంచి సైబర్ నేరాల దర్యాప్తు వరకు**

44 వారాల సంస్థాగత శిక్షణలో భాగంగా ఇండోర్, అవుట్‌డోర్ అంశాలను రెండు సెమిస్టర్లుగా విభజించారు. ఇండోర్ శిక్షణలో పోలీసు వ్యవస్థ, నేరశాస్త్రం, నేరాల నివారణ, మానవ హక్కులు, భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినియం, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, ఫోరెన్సిక్ సైన్స్, నాయకత్వం, నిర్వహణ వంటి అంశాలను బోధిస్తున్నారు. శారీరక నేరాలు, ఆస్తి సంబంధ నేరాలు, సైబర్ నేరాలు, ఆర్థిక మోసాల దర్యాప్తు విధానాలపైనా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అంతర్గత భద్రత, శాంతిభద్రతల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నారు.

**ఆయుధ వినియోగం.. క్షేత్రస్థాయి నైపుణ్యాలు**

అవుట్‌డోర్ శిక్షణలో శారీరక వ్యాయామాలు, డ్రిల్, పరేడ్, ఆయుధ వినియోగం, కాల్పులు, ఫీల్డ్‌క్రాఫ్ట్, మ్యాప్ రీడింగ్, వ్యూహాత్మక విధానాలు, వీఐపీ భద్రత, పేలుడు పదార్థాలు, ఐఈడీల నిర్వహణ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. స్విమ్మింగ్, ప్రథమ చికిత్స, అంబులెన్స్ డ్రిల్, వాహనాల డ్రైవింగ్, విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక చర్యలు, క్రీడలకూ ప్రాధాన్యం ఇచ్చారు.

పాసింగ్ అవుట్ పరేడ్‌లో సీనియర్ పోలీసు అధికారులు, రిటైర్డ్ పోలీసు అధికారులు, అకాడమీ సిబ్బంది, శిక్షణ పొందిన డీఎస్పీల కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టుకు ఇండీ కూటమి నేతల భారీ ర్యాలీ

**మొదటి పేజీ తరువాయి...**
కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమైన నేతలు బస్సులో కన్నాట్ ప్లేస్‌లోని బారాఖంబా జంక్షన్ బయలుదేరారు. విపక్షాల నిరసనల దృష్ట్యా దిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ర్యాలీ సాగే మార్గంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా బారాఖంబా జంక్షన్ నుంచి మండి హౌస్ వరకు భద్రతా బలగాలను భారీగా మోహరించి, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

"ఈ రోజు దేశమంతా రోడ్లపైకి వచ్చింది. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు ఇక్కడకు చేరుకున్నారు. మా అందరి డిమాండ్ ఒక్కటే సుప్రీంకోర్టు మా వాదనను వినాలి. సిఈసీ చేసిన పని చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం. ఆయన తన పదవికి రాజీనామా చేయాల్సిందే. మేము బయటపెట్టిన 'ఓట్ల చోరీ'కి సంబంధించిన ఆధారాలు, ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మనం పోరాడాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి. మేము శాంతియుతంగా, గాంధేయ పద్ధతిలో మాట్లాడాలని అనుకుంటున్నాం. కానీ పోలీసులు యువతపై దాడులు చేస్తున్నారు. నాయకులను జైలుకు పంపుతున్నారు. ఇది తప్పు. సరైన చర్యలు తీసుకునేలా సుప్రీంకోర్టు మా వాదనను వినాలని నేను భావిస్తున్నాను. ఆ పదవిలో కొనసాగే హక్కు సిఇసికి లేదు. ఈ ప్రభుత్వం తనను తాను రక్షించుకోవడానికి పోలీసులను ముందుంచుతోంది." అని కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ అన్నారు.

**దిల్లీలోని ఆరు కీలక మెట్రో స్టేషన్ల మూసివేత**

మరోవైపు ఇండీ కూటమి ఆందోళనల నేపథ్యంలో దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ కీలక ప్రకటన చేసింది. భద్రతా కారణాల దృష్ట్యా దిల్లీలోని ఆరు కీలక మెట్రో స్టేషన్ల ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లను సాయంత్రం నాలుగు గంటల వరకు మూసివేస్తున్నట్లు వెల్లడించింది. నిరసనలు జరిగే మార్గంలో ఉన్న జన్‌పథ్, మండి హౌస్, బారాఖంబా రోడ్, సెంట్రల్ సెక్రటేరియట్, రాజీవ్ చౌక్, పటేల్ చౌక్ మెట్రో స్టేషన్లలో ప్రయాణికులు బయటకు వెళ్లడానికి, లోపలికి రావడానికి అనుమతించబోమని స్పష్టం చేసింది. అయితే ఈ స్టేషన్ల పరిధిలో మార్గాలు మారేందుకు ఉపయోగపడే ఇంటర్‌చేంజ్ సదుపాయం మాత్రం ప్రయాణికులకు యథాతథంగా అందుబాటులో ఉంటుందని డీఎంఆర్సీ తెలిపింది.




## ఇసుక టిప్పర్ పట్టివేత

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(ప్రభాత ఉదయం):**

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఒక టిప్పర్‌ను సోమవారం కేటిదొడ్డి పోలీసులు పట్టుకున్నారు. కర్నూలు నుంచి కేటీ దొడ్డి గ్రామానికి ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టిప్పర్ డ్రైవర్ , ఓనర్ అయిన జె. ప్రవీణ్ కుమార్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపారు.



## కాంగ్రెస్ ఎంపీ అంగోమ్చా బిమోల్ దిష్టిబొమ్మ దహనం చేసిన గద్వాల బీజేపీ మహిళా మోర్చా

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(ప్రభాత ఉదయం):**

పాలమూరు ఎంపీ డీకే అరుణ, యువ నాయకురాలు డీకే స్నిగ్ధా రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం గద్వాల పట్టణ వైఎస్సార్ చౌక్‌లో బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు సమతా మధు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీ అంగోమ్చా బిమోల్ అకోయిజమ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.జేఎన్ యు ప్రొఫెసర్‌గా పనిచేస్తూ మణిపూర్ నుంచి కాంగ్రెస్ ఎంపీగా గెలిచిన అంగోమ్చా బిమోల్.. మహిళా విద్యార్థినులను లైంగికంగా వేధించారనే ఆరోపణలపై బీజేపీ మహిళ మోర్చ అధ్యక్షురాలుసమత మధు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన శిక్ష విధించాలని, ఎంపీ పదవిపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ఢిల్లీలో రాహుల్ గాంధీ మహిళా కానిస్టేబుల్‌తో దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలను కూడా ఖండించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, సమత మధు గౌడ్, మహిళా మోర్చా, యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రులు..రెండో రోజు గాయత్రీ దేవి అలంకారం

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(ప్రభాత ఉదయం):**



పట్టణాల్లోనూ, గ్రామాల్లోనూ శరన్నవరాత్రులు కోలహలం ప్రారంభమయ్యింది. రోజుకో అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చే అమ్మవారు శరన్నవరాత్రి రెండో రోజు గాయత్రి దేవిగా భక్తులను అనుగ్రహిస్తుంది. వేదాలకు అధిదేవత అయిన గాయత్రి మాత ఆరాధనతో సమస్త విద్యలు ఒంటబడతాయనేది భక్తుల నమ్మకం. గాయత్రీదేవి అలంకారంలో తాయమ్మ అమ్మవారు భక్తులకు దర్శనంగద్వాల పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా గద్వాల పట్టణం రెండో వార్డులో శ్రీశ్రీశ్రీ శక్తి స్వరూపిణి తాయమ్మ అమ్మవారు మంగళవారం రెండో రోజు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పంచముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్ఠాన దేవతగా అమ్మవారిని భక్తులు కొలిచారు. శ్రీతాయమ్మ అమ్మవారిని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకున్నారు.

## ప్రజలు అందించే వినతులను అధికారులు తక్షణమే పరిష్కరించాలి

### ప్రజావాణికి(102)ఫిర్యాదులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రభాత ఉదయం)**

ప్రజలు అందించే వినతులను అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (102) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తో కలిసి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ--49, ఇతర శాఖలు --53, మొత్తం 102 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గట్టు ఎత్తిపోతల పథకంపై ఆడిన నాటకాలు చాలు

## చిత్తశుద్ధి ఉంటే పూర్తి చేసి చూపించండి

## కర్ణాటక ప్రభుత్వంతో చర్చించినా జూరాలకు ఇప్పటివరకు నీరు ఎందుకు రాలేదు?

## టీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి గొంగళ్ళ రంజిత్ కుమార్

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(ప్రభాత ఉదయం):**




నడిగడ్డ ప్రాంత ప్రజల సాగునీటి ఆశలతో ముడిపడి ఉన్న గట్టు ఎత్తిపోతల పథకంపై గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న జాప్యానికి ఇకనైనా తెరదించాలని టీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం గద్వాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గట్టు ఎత్తిపోతల పథకాన్ని ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఉపయోగించుకుంటున్నారే తప్ప, ప్రాజెక్టును పూర్తి చేయడంలో పాలకులకు చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆయన విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి గట్టు మండలం వెనుకబడిన ప్రాంతంగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గట్టు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడంలో కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు. గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో సాగునీటి వనరులు పరిమితంగా ఉండటంతో రైతులు వర్షాధార వ్యవసాయంపైనే ఆధారపడాల్సి వస్తోందని రంజిత్ కుమార్ అన్నారు. వర్షాలు సకాలంలో కురవకపోతే పంటలు ఎండిపోవడం, పెట్టుబడులు నష్టపోవడం, రైతులు అప్పుల పాలవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. గట్టు ఎత్తిపోతల పథకం పూర్తయితే నడిగడ్డ ప్రాంతంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని, భూగర్భజలాలు పెరిగి వ్యవసాయ రంగం బలోపేతమవు తుందని పేర్కొన్నారు. సాగునీరు అందుబాటులోకి వస్తే రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ పంటలు సాగు చేసుకునే అవకాశం కలుగుతుందని, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి వలసలు తగ్గుతాయని వివరించారు. ఈ పథకం కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదని, గట్టు, కేటీ దొడ్డి మండలాల సమగ్ర అభివృద్ధికి ఇది కీలకమైన ఆధారమని ఆయన అన్నారు. రైతులు, కూలీలు, చిన్న వ్యాపారులు, గ్రామీణ కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ ప్రాజెక్టు ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు.

**జీవోలు మారుతున్నాయి.. అంచనాలు పెరుగుతున్నాయి.. కానీ రైతులకు నీరు మాత్రం అందడం లేదు!**

గట్టు ఎత్తిపోతల పథకానికి సంబంధించి 2018లో రూ.553 కోట్ల అంచనా వ్యయంతో, 0.738 టీఎంసీల సామర్థ్యంతో జీవో విడుదల చేశారని, అనంతరం 2020 జనవరిలో రూ.581 కోట్లకు అంచనా వ్యయాన్ని పెంచి, 1.32 టీఎంసీలతో సవరణలు చేశారని రంజిత్ కుమార్ గుర్తుచేశారు. తాజాగా రూ.1,781 కోట్లతో 3 టీఎంసీల నీటిని వినియోగించి 33 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని మరో జీవో విడుదల చేసినట్లు పేర్కొన్నారు.ప్రతి జీవో విడుదలైనప్పుడు కృతజ్ఞతలు చెప్పుకుంటూ వస్తున్న అప్పుడు ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రాజెక్టు పనుల పురోగతి, రైతులకు నీరు అందించే విషయంలో ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రాజెక్టు అంచనాలు పెరుగుతున్నప్పటికీ పనులు పూర్తికాకపోవడం, నిధుల వినియోగంపై స్పష్టత లేకపోవడం, పనుల గడువులు పదేపదే మారడం వంటి అంశాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. ఇప్పటివరకు ఎంత నిధులు మంజూరయ్యాయి, ఎంత ఖర్చు చేశారు, ఎన్ని పనులు పూర్తయ్యాయి, ఇంకా ఎన్ని పనులు మిగిలి ఉన్నాయి అనే వివరాలను ప్రజలకు వెల్లడించాలని అన్నారు.గట్టు, కేటీ దొడ్డి మండలాలు ఇప్పటికీ వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నాయని, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి కొనసాగుతోందని రంజిత్ కుమార్ అన్నారు. దశాబ్దాలు గడుస్తున్నా ఈ ప్రాంతానికి సాగునీరు, అభివృద్ధి అందకపోవడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. చర్చలు, ప్రకటనలు, జీవోలు మాత్రమే కాకుండా క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించాలని, రైతులకు సాగునీరు అందించేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.జూరాల ప్రాజెక్టు నీటి లభ్యత, కేటాయింపులు, పంపింగ్ సామర్థ్యం, కాలువల నిర్మాణం, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని అన్నారు. కర్ణాటక ప్రభుత్వంతో ఉన్న సమస్యలను పరిష్కరించి, అంతర్రాష్ట్ర సమన్వయంతో ప్రాజెక్టుకు అవసరమైన నీటిని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.గట్టు ఎత్తిపోతల పథకాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం మానుకుని, నడిగడ్డ ప్రాంత రైతుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టు పనులకు ప్రత్యేక కాలపరిమితి నిర్ణయించి, ప్రతి దశకు బాధ్యులైన అధికారులను నియమించి, పనులు పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చి బాబు, రంగస్వామి, విష్ణు, సుభాష్, సుదర్శన్, వెంకటేష్, ఆశన్న,వెంకట్రాములు, మునెప్ప, అడవి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



చింతకుంట పార్కును సందర్శించిన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

# చింతకుంట పార్కు అభివృద్ధికి కృషి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, అక్టోబరు 12 (ప్రభాత ఉదయం)**

హైదర్ గూడ రాధాక్రిష్ణనగర్ - కాంతారెడ్డి నగర్ మధ్యన ఉన్నటు వంటి చింతకుంట పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణాన్ని అందిం చడానికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు సోమవారం ఆయన చింతకుంట పార్కును ఎస్ఈ నరేందర్ గౌడ్, ఈఈ వెంకట శేషయ్య తో కలసి పరిశీలించారు. చింతకుంట పార్కులోకి మురుగునీరు రాకుండ చూస్తామన్నారు. పార్కు బిచుట్టురా వాకింట్ ట్రాక్ ఏర్పాటు, చిన్న పిల్లలకు ఆడుకోవడానికి ఆట వస్తువులు, ఓపెన్ జిమ్ లాంటి సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మ్యాడం మదుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీనగర్ పార్కు లో ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# లక్ష్మీనగర్ పార్కు లో ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, అక్టోబరు 12 (ప్రభాత ఉదయం) :**

అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదరూడ లక్ష్మీనగర్ పార్కు లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, బ్యాడ్మింటన్ కోర్టు, చిన్న పిల్లల ఆట వస్తువులను సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తో కలసి ప్రారంభిం చారు. కాలనీ ప్రజల ఆరోగ్యం, చిన్నారుల ఆహ్లాదం కోసం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఈ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లోకపెద్ద మల్లారెడ్డి, ఎస్ఈ నరేందర్ గౌడ్, స్థానిక కాలనీ వాసులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 17న ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ వద్ద ఆఫ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**రాజేంద్రనగర్, అక్టోబరు 12 (ప్రభాత ఉదయం)**

ఈ నెల 17న ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించు నున్నట్లు ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు హెమ సుదర్శన్ జిల్లోజు తెలిపారు. సోమవారం చింతల్మెట్ లోని తన నివాసంలో విలేకరుల తో మాట్లాడుతూ, ఆఫ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు




హేమ సుదర్శన్ జిల్లోజు



# వలిమా వేడుకలో పాల్గొన్న బహదూర్ పూర్ ఎమ్మెల్యే, రాజేంద్రనగర్ ఎంఐఎం ఇంచార్జ్ మహమ్మద్ ముబీన్

**రాజేంద్రనగర్, అక్టోబర్ 12(ప్రభాత ఉదయం)**

మీర్ ఆలం లోని ఏ వన్ కన్వెన్షన్‌లో జరిగిన వలీమా వేడుకల్లో బహదూర్పూర్ ఎమ్మెల్యే, రాజేంద్రనగర్ ఎంఐఎం ఇన్చార్జ్ మహమ్మద్ ముబీన్ హాజరై వరుడుని ఆశీర్వదించారు. ఎమ్మెల్సీ రియాజ్ ఉల్ ఎఫెండి సాహబ్, మహ్మద్ నవాజ్ ఉద్దీన్ అహ్మద్ సాహబ్, మొహమ్మద్ నవాజ్ ఉద్దీన్ అహ్మద్ ,, మొహిపోరేబ్ , బాబా ఖాన్ , షామా కలోనీ , మాజీ వార్డ్ కమిటీ సభ్యుడు మహ్మద్ తాహెర్ , హసన్ పటేల్ , మొహమ్మద్ జహంగీర్ ,ప్రైమరీ యూనిట్ ప్రెసిడెంట్ , మిస్బా అబ్దుల్ కరీం , ముజాజ్ , మహమ్మద్ అన్వర్ , మహమ్మద్ సర్వర్, మొహమ్మద్ పాషా, మహమ్మద్ హుస్సియన్, సాహబ్ , మహమూద్, నగర్ హసన్ నగర్ కే భాతిజా మొహమ్మద్ అమైర్ కి థీ లు పాల్గొన్నారు



గుండంలో నిర్మించిన ప్రహరి గోడ ను కూల్చి వేస్తున్న అధికారులు

# చింతల్మెట్ హస్తాల వీరన్న గుట్ట గుండంలో నిర్మించిన ప్రహరీగోడ ను నేలమట్టం చేసిన అధికారులు

**రాజేంద్రనగర్, అక్టోబరు 12 (ప్రభాత ఉదయం) :**

చింతల్మెట్ హస్తాల వీరన్న గుట్ట దేవాలయం ముందు బాగంలో ఉన్న గుండం లో నిర్మించిన ప్రహరీగోడ ను పోలీసుల సహకారంతో దేవదాయశాఖ అధికారులు సోమవారం కూల్చివేశారు. ప్రహరీగోడ పటిష్టంగా ఉండటంతో కూల్చడానికి చాలా ఇబ్బంది పడ్డారు. హస్తాల వీరన్న గుట్ట కు చెందిన గుండంలో ఓ ప్రైవేటు వ్యక్తి ప్రహరీగోడ నిర్మించి కబ్జా చేయాలనుకోగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయ్యింది. దీంతో దేవాదాయశాఖ అధికారులు అక్కడికి చేరుకుని ఆ స్థలం ప్రభుత్వ స్థలం అని దేవదాయ శాఖ రికార్డుల ప్రకారం నాలుగు ఎకరాలు ఉందని తేల్చి చెప్పారు. దీంతో సోమవారం దేవాలయ స్థలంలో నిర్మించిన ప్రహరీగోడ ను నేలమట్టం చేశారు. బందోబస్తు లో రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ ఎ సీతయ్య, దేవదాయశాఖ ఈఓ రమాదేవి, సురేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఆర్ ఐ సరిత తదితరులు ఉన్నారు.

**అడ్డుకోబోయిన బహదూర్ పుర ఎమ్మెల్యే అరెస్ట్ :**

గుండంలో నిర్మించిన ప్రహరీగోడ ను కూల్చివేస్తున్న విషయాన్ని తెలుసుకుని అడ్డుకోబోయిన బహదూర్ పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్. మజ్లిస్ నాయకులు నవాజుద్దీన్, తాహెర్ లను అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించి స్వంత పూచికత్తుపై వదిలిపెట్టారు.




# సుల్తాన్‌పల్లిలో అనాథాశ్రమం ప్రారంభం

## 20మంది అనాథ చిన్నారులకు ఆశ్రయం..

## సేవా భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు

**శంషాబాద్,అక్టోబర్12(ప్రభాత ఉదయం)**

అనాథ చిన్నారులకు ఆశ్రయం కల్పించి,వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే లక్ష్యంతో శంషాబాద్ మండలం సుల్తాన్‌పల్లిలో నూతన అనాథాశ్రమం ఏర్పాటైంది.సుల్తాన్‌పల్లిలోని వృద్ధాశ్రమ ప్రాంగణంలో సేవా భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ అనాథాశ్రమాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు.సుమారు 20మంది అనాథ చిన్నారులకు ఆశ్రయం,వసతి కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు.చిన్నారులకు సురక్షితమైన వాతావరణంలో నివాస సదుపాయం కల్పించడంతో పాటు వారి సంరక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేయడం ఈ ఆశ్రమ ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు.సమాజంలో ఆదరణకు నోచుకోని చిన్నారులకు అండగా నిలిచేందుకు సేవా సంస్థలు ముందుకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగకు పత్తికుంట చెరువులో ఏర్పాటు చేయాలి

## జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు

**రాజేంద్రనగర్,అక్టోబర్12(ప్రభాత ఉదయం)**




దుర్గాష్టమి,బతుకమ్మ పండుగల సందర్భంగా రాజేంద్రనగర్‌లో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని బీజేపీ నాయకులు జీహెచ్ఎంసీ అధికారులను కోరారు.ఈ మేరకు సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ నెల 18న బతుకమ్మ పండుగ సందర్భంగా రాజేంద్రనగర్‌లోని పత్తికుంట చెరువులో నీటిని నింపడంతో పాటు,వెలుగుల కోసం లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.మహిళలు బతుకమ్మ ఆడేందుకు,పండుగ అనంతరం నిమజ్జనం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా దేవీ నవరాత్రుల సందర్భంగా బస్తీల్లోని వివిధ మండపాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహాల నిమజ్జనానికి ఇబ్బందులు తలెత్తకుండా క్రేన్ ఏర్పాటు చేయాలని కోరారు.పండుగల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తగిన భద్రతా చర్యలు చేపట్టాలని,నిమజ్జన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని బీజేపీ నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై.శ్రీధర్,జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు ఎం.కొమురయ్య,జిల్లా సీనియర్ నాయకుడు ఎస్.జయానంద్‌రెడ్డి,అత్తాపూర్ బీజేపీ అధ్యక్షుడు సులిగే వెంకటేష్,ఈ.వేణుగోపాల్ పాల్గొన్నారు.



ప్రభుత్వ స్థలంలో వెలసిన ఆక్రమణల తొలగింపు

# మైలార్దేవుపల్లిలో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టురా ఫెన్సింగ్

**రాజేంద్రనగర్, అక్టోబరు 12 (ప్రభాత ఉదయం) :**

మైలార్దేవుపల్లి సర్వే నెంబర్ 156/1 లోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమణ లను రెవెన్యూ అధికారులు నేలమట్టం చేశారు. ప్రభుత్వ స్థలం చుట్టురా ఫెన్సింగ్ వేసి స్వాధీనం చేసుకున్నారు. కూల్చివేత్తలలో రాజేంద్రనగర్ ఆర్డీవో శ్రీధర్, తహసీల్దార్ బొమ్మ రాములు, మైలార్దేవుపల్లి ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. లక్ష్మిగూడ పెట్రోల్ బంకు వెనుకాల గల ఈ భూమిని పక్క సర్వే నెంబరు వేసిన కబ్జాదారులు ప్లాట్లుగా చేసి విక్రయాలు జరిపారు. దీనిపై రెవెన్యూ అధికారులు కోర్టుకు వెళ్లగా కోర్టు ఆ స్థలం ప్రభుత్వానిదే అని తేల్చారు. దీంతో గత వారంలో ప్రభుత్వ స్థలంలో బోర్డులు పాతిన రెవెన్యూ అధికారులు సోమవారం ఆ భూముల్లో వెలసిన అక్రమణ లను తొలగించారు. నాలుగు ఎకరాల భూమి చుట్టు ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిని కాపాడారు.

# గద్వాలలో చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం










**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(ప్రభాత ఉదయం):**

గద్వాల పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. మిరాయి సినిమా హీరోయిన్ రితికా నాయక్ విశిష్ట అతిథిగా విచ్చేసి రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. అలాగే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మీ నర్సింహులు, వైస్ చైర్మన్ శంకర్ , వార్డు కౌన్సిలర్లు,నాయకులు పాల్గొని పలు విభాగాలను ప్రారంభించారు. హీరోయిన్ రితికా నాయక్ మాట్లాడుతూ అత్యంత తక్కువ ధరలకే చీరెలు, కిడ్స్‌వేర్, చుడీదార్, లెగ్గిన్స్, ఫ్యాన్సీడ్రెస్సెస్, పట్టుచీరెలు, మెన్స్ రెడీమేడ్ దుస్తులు, వేలాది నైటీలు చందన మాల్‌లో లభ్యమవుతాయన్నారు. గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెట్రో సిటీలో ఉండే షాపింగ్ మాల్‌ను జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసినందుకు యజమానులకు అభినందనలు తెలియచేశారు. అన్నివర్గాల ప్రజలకు ఈ షాపింగ్‌మాల్ విశేషంగా ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. అలాగే గద్వాల బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు, మాజీ జెడ్పీటిసి పద్మావెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని నిర్వాహకులు సన్మానించారు.



## గద్వాలలో అనుమతుల్లేని వెంచర్లపై మున్సిపల్ కొరడా.. రాళ్లు తొలగించిన అధికారులు!

**అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తే కఠిన చర్యలు, కూల్చివేతలు తప్పవు: మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ హెచ్చరిక**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(ప్రభాత ఉదయం):**

గద్వాల పట్టణ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేస్తున్న వెంచర్లపై మున్సిపల్ యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. నిబంధనలను ఉల్లంఘించి వెలుస్తున్న వెంచర్లపై కొరడా ఝుళిపించి, తక్షణ చర్యలకు ఉపక్రమించింది.గద్వాల--ఐజ రహదారిలోని సర్వే నంబరు 871లో నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి మున్సిపల్ , ప్రభుత్వ అనుమతులు లేకుండా కొందరు వెంచర్‌ను ఏర్పాటు చేశారు. ఈ విషయంపై దృష్టి సారించిన మున్సిపల్ కమీషనర్ జానకీరాం సాగర్ వెంచర్ ను పరిశీలించి, ఆ వెంచర్‌లో ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను తొలగించారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, సంబంధిత అన్ని శాఖల అధికారిక అనుమతులతోనే వెంచర్లు ఏర్పాటు చేయాలని ఆయన స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అనుమతి లేకుండా వెంచర్లు వెలిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైతే వాటిని కూల్చివేస్తామని హెచ్చరించారు. అలాగే, అమాయక ప్రజలు ఎవరూ కూడ అనుమతులు లేని అనధికార వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోయి, ఆర్థికంగా నష్టపోవద్దని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.పట్టణ శివారులో అక్రమ వెంచర్లపై మున్సిపల్ అధికారులు తీసుకున్న ఈ కఠిన చర్యల పట్ల స్థానికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల చొరవ వల్ల అనుమతులు లేకుండా ప్లాట్లుగా విభజించి అమాయకులను మోసం చేసే అక్రమ విక్రయ ప్రయత్నాలకు గండి పడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



అడిషనల్ కమిషనర్ కి వినతిపత్రం ఇస్తున్న అంజయ్య నగర్ డివిజన్ నాయకులు..

## రాజీవ్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలి: ఆంజనేయులు సాగర్

**ప్రజావాణిలో అడిషనల్ కమిషనర్ గీతా రాధిక గారికి వినతి**

**శేరిలింగంపల్లి : అక్టోబర్ 12,(ప్రభాత ఉదయం)**

అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి రాజీవ్ నగర్ కాలనీలో ఎన్నో ఏళ్లుగా ఖాళీగా ఉన్న స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మించి, కాలనీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాలనీ వాసులు కోరుతున్నారు. కబ్జా దారుల కన్ను పడితే ఖాళీ స్థలాన్ని మిగేసే ప్రమాదం ఉందని అధికారులు వెంటనే ప్రజా అవసరానికి ఉపయోగపడే కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. ఈ కమ్యూనిటీ హాల్ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, కాలనీ అసోసియేషన్ సమావేశాలు, ఇతర ప్రజా కార్యక్రమాలను నిర్వహించేందుకు వీలుగా ఉంటుందని స్థానికులు అభిప్రాయాపడ్డారు. ఈ నేపథ్యంలో రాజీవ్ నగర్ కాలనీ వాసులు, అంజయ్య నగర్ డివిజన్ నాయకుడు ఆంజనేయులు సాగర్ కాలనీ వాసులతో చర్చించి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. దీంతో ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ గీతా రాధికని కలిసి, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకొని త్వరితగతిన అనుమతులు మంజూరు చేయించి నిర్మాణానికి సహకరించాలని కోరారు. అడిషనల్ కమిషనర్ గీతా రాధిక సానుకూలంగా స్పందిస్తూ, స్థలాన్ని పరిశీలించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలకుంట తిరుపతయ్య, నరసింహా, మల్లేష్, శ్రీను, సాయి, బాలస్వామి, కోటయ్య, రోహిత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా బొరుసు నర్సిరెడ్డి మనువడి బారసాల, నామకరణోత్సవం

**రాయచూరు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(ప్రభాత ఉదయం)**

రాయచూర్ జిల్లా కేంద్రానికి చెందిన బొరుసు నర్సిరెడ్డి మనువడు బారసాల, నామకరణోత్సవాన్ని సోమవారం రాయచూర్ పట్టణంలోని గంజి కళ్యాణ మండపంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో అంగరంగ వైభవంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. మున్నూరు కాపు కులస్తులు, పలువురు ప్రముఖుల సమక్షంలో బొరుసు కావ్య అఖిల్‌రెడ్డి తన కుమారుడికి వేద్విక్ నామకరణం చేశారు. ఈ వేడుకకు రాయచూర్ మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి, కార్పోరేషన్ కౌన్సిలర్లు, ప్రముఖ సామాజికవేత్త చుక్క సుదర్శన్ రెడ్డి మున్నూరు కాపు సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, ముఖ్య అతిథిలుగా హాజరై చిన్నారి వేద్విక్‌ను ఆశీర్వదించారు.



## పేరొకరిది.. పేజీ మరొకరిది!

**కౌశిక్ మారిడి పేరుతో ఫేస్‌బుక్‌లో నకిలీ దందా!**

**అనుమతి లేకుండా 17 ఒరిజినల్ వీడియోల అప్‌లోడ్..**

**మెటాకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమని బాధితుడి ఆవేదన చందానగర్ పోలీసులకు పిర్యాదు.**

**శేరిలింగంపల్లి ,అక్టోబర్ 12, (ప్రభాత ఉదయం)**



కంటెంట్ క్రియేటర్ కౌశిక్..

సోషల్ మీడియా వేదికగా గుర్తింపును తస్కరించి, సొంత కంటెంట్‌ను కొల్లగొడుతున్న ఘటన కలకలం రేపుతోంది. ఆటోమొబైల్ కంటెంట్ క్రియేటర్ కౌశిక్ మారిడి పేరుతో గుర్తుతెలియని వ్యక్తి నకిలీ ఫేస్‌బుక్ పేజీ సృష్టించి, ఆయన రూపొందించిన ఒరిజినల్ వీడియోలను యథేచ్ఛగా అప్‌లోడ్ చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో ఇప్పటికే 17 వీడియోలు అప్‌లోడ్ కావడం గమనార్హం. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సెప్టెంబర్ 27న నకిలీ పేజీ సృష్టించినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, కౌశిక్ మారిడి తన ఆటోమొబైల్ వీడియోలను అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా ప్రచురిస్తుంటారు. అయితే గుర్తుతెలియని వ్యక్తి సెప్టెంబర్ 27, 2026న కౌశిక్ పేరును పోలిన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ పేజీని సృష్టించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి అనుమతి లేకుండా అసలు వీడియోలను డౌన్‌లోడ్ చేసి, తన పేజీలో తిరిగి అప్‌లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 11 నాటికి 17 వీడియోలను అప్‌లోడ్ చేసినట్లు ఫిర్యాదులో వెల్లడించారు. విషయాన్ని గుర్తించిన కౌశిక్.. మెటా సంస్థకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, నకిలీ పేజీ తొలగించలేదని ఆరోపించారు. దీంతో తన బ్రాండ్ పేరుతో ప్రజల్లో గందరగోళం ఏర్పడుతోందని, అధికారిక ఫేస్‌బుక్ పేజీ ప్రారంభించడంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతరుల కష్టంతో రూపొందించిన కంటెంట్‌ను తమదిగా ప్రచారం చేసుకునే ఇలాంటి చర్యలు కంటెంట్ క్రియేటర్లకు ఆర్థికంగానే కాకుండా, వారి గుర్తింపు, విశ్వసనీయతకు కూడా నష్టం కలిగించే ప్రమాదం ఉందని పిర్యాదు పేర్కొన్నారు. తన పేరును దుర్వినియోగం చేస్తూ, వీడియోలను అనుమతి లేకుండా అప్‌లోడ్ చేస్తున్న వ్యక్తిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కౌశిక్ పోలీసులను కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన చందానగర్ పోలీసులు నకిలీ పేజీ సృష్టించిన వ్యక్తి వివరాలను గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నారు.



## కెపిహెచ్‌బిలో డ్రైనేజీ సమస్యపై ఎమ్మెల్యే కృష్ణారావు ఆగ్రహం

**తక్షణ చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి అధికారులకు ఆదేశం**

**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (ప్రభాత ఉదయం)**

కెపిహెచ్‌బి విభాగం పరిధిలోని ఎల్ఐజి 22-23 ప్రాంతంలో డ్రైనేజీ పొంగిపొర్లుతూ స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఆయన సమస్యాత్మక ప్రాంతంలో పర్యటించారు. స్థానికులు డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు.ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులను ప్రశ్నించారు. సాంకేతిక ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు.అనంతరం ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ రాజేశ్ రాయ్, భవాని, వాటర్ వర్క్స్ అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జలాల సంరక్షణ కోసం చివరి ఊపిరి వరకు కృషి సాగిస్తా

**ఎన్ డిఎంఏ మాజీ ఉపాధ్యక్షులు మర్రి శశిధర్ రెడ్డి**

**-శాశ్వత కరవు నివారణకు సమగ్ర వ్యూహం అవసరం**

**హైదరాబాద్ ( బషీర్ బాగ్), అక్టోబర్ 12(ప్రభాత ఉదయం)**




జలాల సంరక్షణ కోసం చివరి ఊపిరి వరకు తన కృషి కొనసాగుతుందని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ మాజీ ఉపాధ్యక్షులు, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి మర్రి శశిధర్ రెడ్డి అన్నారు.వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో పెరుగుతున్న కరవును ఎదుర్కొనేందుకు తాత్కాలిక చర్యలకు బదులుగా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. సోమవారం నాడు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 'చతుర్విధ జల ప్రక్రియ' (ఫోర్ వాటర్స్ కాన్సెప్ట్)ను అమలు చేయడం ద్వారా కరవు నివారణ సాధ్యమని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షపాతం లోటు, నీటి నిల్వల తగ్గుదలతో వ్యవసాయం దెబ్బతింటోందని తెలిపారు. గతంలోనూ వరుస కరువులు భూగర్భ జలాలను అడుగంటించి, గ్రామీణ ప్రజల జీవనోపాధిని దెబ్బతీశాయని పేర్కొన్నారు.నాలుగు నీటి విధానంతో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. దివంగత నీటిపారుదల నిపుణుడు టి. హనుమంతరావు రూపొందించిన ఈ విధానాన్ని 2001లో తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో అమలు చేయగా మంచి ఫలితాలు వచ్చాయని వివరించారు. సంగారెడ్డి జిల్లా గొట్టిగారిపల్లి గ్రామం వరుస కరవులను తట్టుకుని మూడు పంటలకు నీటిని అందించిందని తెలిపారు. రాజస్థాన్‌లోనూ ఈ విధానాన్ని అమలు చేసినట్లు పేర్కొన్నారు. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, నేలకోత నివారణ, కరవు కాలంలోనూ నీటి లభ్యత ఈ విధానం ప్రధాన ప్రయోజనాలని వివరించారు. ప్రస్తుత అంచనాల ప్రకారం ఎకరాకు సుమారు రూ.15 వేల వ్యయంతో అమలు చేయవచ్చని తెలిపారు. దేశంలోని వర్షాధార భూముల్లో ఈ విధానాన్ని విస్తరించడం ద్వారా రైతులకు నీటి భద్రత కల్పించడంతో పాటు, కరవు సహాయక చర్యలపై ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించవచ్చని మర్రి శశిధర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో తాను ప్రధాని నరేంద్రమోడీని కలిసి, దేశవ్యాప్తంగా దీని అమలుకు అభ్యర్థించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జస్టిస్ సుభాషన్ రెడ్డి ట్రస్ట్ నిర్వాహకులు ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

## ఓటు చోరీ అంటే ప్రజాస్వామ్యంపై దాడి సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

**టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యంశ్రీరంగం**

**ఢిల్లీ నిరసనలో పాల్గొన్న తెలంగాణ కాంగ్రెస్ నేతలు**

**ఓటు చోరీ అంటే ప్రజల తీర్పును దొంగిలించడమే.**

**ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది**

**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (ప్రభాత ఉదయం)**




కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు న్యూఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిదని, ఓటర్ల జాబితా నిర్వహణలో పారదర్శకత ఉండాలని అన్నారు. ఎన్నికల సంఘం ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా ప్రభావంతో పని చేస్తోందనే అనుమానాలకు తావులేకుండా స్వతంత్రతను నిరూపించుకోవాలని పేర్కొన్నారు.ఓటు చోరీ అంటే ప్రజల తీర్పును దొంగిలించడమే. కోట్లాది మంది ఓటర్ల హక్కులపై ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు ఎన్నికల సంఘం మౌనంగా ఉండకూడదు. జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని, ఇండియా కూటమి నాయకులు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టారని తెలిపారు.

# జిల్లాలో పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు.. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్12 (ప్రభాత ఉదయం):**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ ఈనెల 21 నుంచి అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు.ప్రతి సంవత్సరం నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా చందుర్తి మండలం లింగంపేట్ గ్రామ శివారులోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించి, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 21 నుంచి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ ఐక్యత దినోత్సవమైన 31 వరకు పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

**నిర్వహించనున్న కార్యక్రమాలు**

ఓపెన్ హౌస్ కార్యక్రమాలు

పోలీసుల విధులు, త్యాగాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజల రక్షణలో పోలీసుల సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.రక్తదాన శిబిరాలుపోలీస్ అమరవీరుల సంస్మరణార్థం రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిస్తారు. కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించి నివాళులు అర్పిస్తారు. అదే విధంగా అమరవీరుల కుటుంబాలను పరామర్శిస్తారు.

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**

తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలలో ఉంటాయి.

కేటగిరి -- 1 ఇంటర్మీడియట్ వరకు విద్యార్థిని





విద్యార్థుల కోసం సైబర్ నేరాల నివారణలో పోలీసుల -- పౌరుల పాత్ర. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుంచి ఎలా దూరంగా ఉండగలరన్న అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కేటగిరి -2 డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థుల కోసం సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర. తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర, కేటగిరి -1 కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు ప్రజాస్వామ్య వ్యవవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఎటువంటి సేవలను ఆశిస్తారు.

పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర -- సోషల్ మీడియా కు బానిస కాకుండా ఉండటం మరియు వ్యక్తిగత మరియు సామాజిక ప్రయోజనాల కోసం దానిని సద్వినియోగం చేసుకోవటం ఎలా.?

కేటగిరి -- 2 ఎస్ఐ, పై స్థాయి అధికారులు..

పౌరుల మన్ననలు పొందటానికి పోలీసులు చేయవలసిన కృషి.

నెలస్థాయి పోలీసు వ్యవస్థ బలోపేతం చేయడం ఎలా.

ఈ వ్యాసరచన పోటీలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో నిర్వహించాలని, 500 పదాలకు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు.

**షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు..**

జిల్లా పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

పోలీసుల సేవలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసుల సేవలు, పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే ఇతర అంశాలపై ఫోటోలు, వీడియోలను రూపొందించవచ్చు. షార్ట్ వీడియోలు మూడు నిమిషాలకు మించకుండా రూపొందించాలి. ఉత్తమంగా నిలిచిన ఫోటోలు, వీడియోలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయబడతాయి. ఎంపికైన వారికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ ఫోటోలు, వీడియోలను అక్టోబర్ 24వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ పీఆర్వోకు అందజేయాలి. ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు బహిరంగ ప్రదేశాల్లో పోలీస్ కళాబృందం ద్వారా అమరవీరుల త్యాగాలను వివరిస్తూ పాటల కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లు ఏర్పాటు చేస్తారు.దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.




## అమీన్‌పూర్‌లో ₹4.95 కోట్లతో అభివృద్ధి పనులు

### సీఎంసీ కమిషనర్ పరిశీలన

**పటాన్ చెరు, అక్టోబర్ 12(ప్రభాత ఉదయం):**

అమీన్‌పూర్ సర్కిల్-47 పరిధిలోని వివిధ ప్రాంతాల్లో సుమారు ₹4.95 కోట్ల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను సీఎంసీ కమిషనర్, ఎస్ఎల్‌పీ జోనల్ కమిషనర్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్కిల్-47 డిప్యూటీ కమిషనర్‌తో కలిసి వారు పలు వార్డుల్లో పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా ఆర్సీ పురం పరిధిలోని కాకతీయ నగర్ (వార్డు నం. 268) లో ₹27 లక్షలతో చేపట్టిన మహిళా భవన్ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం బీరంగూడ భెల్ మెట్రో సమీపంలో ₹1 కోటితో నిర్మిస్తున్న సీసీ రోడ్డుతో పాటు, ₹45 లక్షల వ్యయంతో చేపట్టిన వరద నీటి కాలువ పనులను సమీక్షించారు.అలాగే వార్డు నం. 271 పరిధిలోని నరేంద్ర కాలనీ నుండి దుర్గా ప్రావిన్స్, సాయిరామ్ ఎన్‌క్లేవ్ వరకు ₹97 లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను, సన్‌వే ఓపస్ నుండి చేతన్ ఆనంద్ అకాడమీ వరకు ₹99 లక్షలతో చేపట్టిన ఫుట్‌పాత్, ₹82 లక్షల సెంట్రల్ మీడియన్ పనులను పరిశీలించారు. శ్రీ వాణి నగర్ కాలనీలో ₹45 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులను కూడా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానికులతో అధికారులు ముఖాముఖి మాట్లాడి స్థానిక సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



## సింహవాహిని శతకం 'భాగ్యనగర' ఔనత్యానికి దర్పం

### మూసీ తరంగాలు పుస్తక పంపిణీ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు బుక్కా వేణగోటపాల్.

**శంషాబాద్ , అక్టోబర్ 12(ప్రభాత ఉదయం)**

మూసీ తరంగాలు... సింహవాహిని శతకం భాగ్యనగర ఔనత్యాన్ని చాటేలా ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్కా వేణగోటపాల్ అన్నారు. నగర చారిత్రక నేపథ్యాలను పద్యాల రూపంలో నేటి తరాలని అందించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే కవి ఆలోచన శక్తి అభినందనీయమన్నారు. సోమవారం ఆయన కవి, పత్రిక రచయిత వరకాల యాదగిరి రచించిన సింహవాహిని శతకం పుస్తకాల పంపిణీని కార్యక్రమాన్ని చేపట్టారు.



ఈ సందర్భంగా బుక్కా వేణుగోపాల్ మాట్లాడుతూ పత్రిక రచయిత ప్రభుత్వం నుంచి మూడు సార్లు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును అందుకున్న వరకాల యాదగిరి తన తన అనుభవాలు, చిన్ననాటి భాగ్యనగర్ చారిత్రక నేపథ్యాలు, మూసీ పరివాహకంలో మంచినీటి ప్రవాహాలను చూసి నేడు నెలకొన్న పరిస్థితుల పద్యరూపకంగా వెలుగులోకి తీసుకురావడం ఆలోచింపజేస్తుందని చెప్పారు. పాతబస్తీ అంటే బోనాలు అంటే సింహావాహిని అమ్మవారు, గోటల్కొండ జగధాంభిక, సికింద్రాబాద్ మహాంకాళీ అమ్మవారితో చార్మినార్ నీడ ఉన్న భాగ్యలక్ష్మీ తల్లి భక్తుల పట్ల చూపే కారుణాకటాక్షాలను అక్షరాలుగా మర్చాడం వరకాల యాదగిరికే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రారెడ్డి, స్థానిక పెద్దలు కొలన్ రమణారెడ్డి, వరకాల శ్రీరాములు పద్మశాలి, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఎలక్ట్రానికి మీడియా ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు బొడ్డు మనోహర్, బి. భరతాచారి, పి. సూర్యనారాయణ, కల్వగూరి శ్రావణ్ కుమార్, ఎం. నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశం నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న మాదాపూర్ ఏసిపి శ్రీధర్

## ఆన్‌లైన్‌లో ఐఫోన్ వల.. డబ్బులు పడగానే మాయం

### ఆకర్షణీయ ప్రకటనలతో సైబర్ మాయాజాలం.. ఐటీ ఉద్యోగి అరెస్ట్

### గూగుల్ చిత్రాలతో నకిలీ అమ్మకాలు.. నిందితుడిపై 17 కేసులు ఉన్నట్లు పోలీసుల వెల్లడి

**శేరిలింగంపల్లి : అక్టోబర్ 12, (ప్రభాత ఉదయం)**

చేతిలో ఖరీదైన ఐఫోన్ ఉండాలన్న ఆశను ఆసరాగా చేసుకుని సైబర్ మోసగాళ్లు కొనుగోలుదారులకు వల వేస్తున్నారు. తక్కువ ధరకు ఖరీదైన ఫోన్ వస్తుందన్న ఆశతో ప్రకటనలను నమ్మి డబ్బులు చెల్లిస్తే.. ఆ తర్వాత విక్రేత ఫోన్ స్విచ్ఛాఫ్! ఇలా ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ఓ ఐటీ ఉద్యోగిని రాయదుర్గం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు బత్తుల శ్రీరామ్ (31)కు తెలంగాణలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 17 కేసులతో సంబంధం ఉన్నట్లు మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ వెల్లడించారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిందితుడి వివరాలను వివరించారు. హనుమకొండకు చెందిన శ్రీరామ్ గూగుల్ నుంచి ఖరీదైన ఐఫోన్లు, శాంసంగ్ ఫోన్ల చిత్రాలను తీసుకుని ఓఎల్ఎక్స్‌లో అమ్మకపు ప్రకటనలు పెట్టేవాడు. వేర్వేరు ఫోన్ నంబర్లు, తప్పుడు పేర్లతో కొనుగోలుదారులను నమ్మించి, ఇతరుల బ్యాంకు ఖాతాలు, యూపీఐ గుర్తింపులను ఉపయోగించి డబ్బులు తీసుకునేవాడు. నగదు అందగానే ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి అదృశ్యమయ్యేవాడు. మోసం ద్వారా వచ్చిన డబ్బును వ్యక్తిగత అవసరాలతో పాటు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు ఖర్చు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ వివరించారు.

**ఆశే పెట్టుబడి.. మోసమే ఫలితం!**

ప్రస్తుతం సైబర్ మోసగాళ్లు కొత్తకొత్త ఎత్తుగడలతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. తక్కువ ధరకు ఖరీదైన వస్తువులంటూ ఆకర్షించడం, నకిలీ ప్రకటనలు పెట్టడం, ఇతరుల ఖాతాల ద్వారా డబ్బులు వసూలు చేయడం వంటి పద్ధతులతో బాధితులను మోసం చేస్తున్నారు. అత్యాశతో తొందరపడి డబ్బులు పంపితే, ఆ తర్వాత బాధపడాల్సి వస్తోంది.

ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు విక్రేత వివరాలు ధ్రువీకరించుకోవాలని, వస్తువు ప్రత్యక్షంగా చూడకుండా ముందస్తుగా డబ్బులు పంపవద్దని ఏసీపీ సూచించారు. ముఖ్యంగా మార్కెట్ ధర కంటే చాలా తక్కువకు ఖరీదైన వస్తువులు లభిస్తాయనే ప్రకటనల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబరుకు ఫోన్ చేయాలి లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. నిందితుడిని అరెస్టు చేసిన క్రైం సిబ్బందిని అభినందించారు. విలేకరుల సమావేశం రాయదుర్గం సీఐ టి. భూపతి, డీఐ రామిరెడ్డి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## జలమండలి పేరుతో ప్రచారంలో ఉన్న సందేశం అవాస్తవం

### నవంబర్ చివరికి రిజర్వాయర్లు ఎండిపోతాయన్న వాదనకు అధికారిక ఆధారం లేదు

**హైదరాబాద్, అక్టోబర్ 12(ప్రభాత ఉదయం)**

ఎల్‌నినో ప్రభావం, రాబోయే కరవు కారణంగా నవంబర్ చివరి నాటికి రిజర్వాయర్లు ఎండిపోతాయని, హైదరాబాద్‌లో నీటి సరఫరా పరిమితం అవుతుందని లేదా నిలిచిపోతుందని పేర్కొంటూ వాట్సాప్, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న సందేశాన్ని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (జలమండలి) జారీ చేయలేదు.రిజర్వాయర్లలో నీటి నిల్వలు, సరఫరా పరిస్థితులపై ఆ సందేశంలో పేర్కొన్న సమాచారం అధికారికం కాదు.జలమండలి పేరుతో వచ్చే నిర్ధారణలేని సందేశాలను నమ్మవద్దని, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. నీటి సరఫరా, పొదుపుపై సూచనలు జలమండలి అధికారిక ప్రకటనలు, సమాచార మార్గాల ద్వారానే తెలుసుకోవాలి.నీటిని బాధ్యతగా వినియోగించి పొదుపు చేయాలని జలమండలి ప్రజలను కోరుతోంది.



## భరత్‌నగర్‌లో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

### పోచమ్మ ఆలయ ప్రాంగణంలో మహిళల బతుకమ్మ సంబరాలు - ముఖ్య అతిథిగా ఏసిపి నరేష్ రెడ్డి

**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (ప్రభాత ఉదయం)**

భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం మరియు ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు శ్రీ పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి మరియు కమిటీ సభ్యులు ఈ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆడారు.ముఖ్య అతిథిగా బాలానగర్ విభాగం సహాయ పోలీసు కమిషనర్ పి. నరేష్ రెడ్డి, కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్వామి గౌడ్ హాజరయ్యారు. వారితో పాటు కాలనీ సంక్షేమ సభ్యులు నాగేశ్వర్ రావు, మూర్తి, బిక్షపతి గౌడ్, బాబు, నరేష్ కుమార్, మధు, వెంకటేష్ యాదవ్, శారద, విజయ్ కుమార్, అర్చన, దీపా, బుచ్చిబాబు, డేవిడ్, అశోక్, రాజు, ఉమ, వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ అండగా ఉంటుంది

### గాయత్రి నగర్ లో భూ సమస్యను పరిశీలించిన బండి రమేష్

### భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ భూ వివాదంపై స్థానిక నాయకులతో సమీక్ష

**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని గాయత్రి నగర్ విభాగం పరిధిలోని సర్వే నంబర్ 1007లో ఉన్న భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ భూమికి సంబంధించిన సమస్యను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా భూ సమస్యకు సంబంధించిన వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. సమస్యకు సంబంధించిన అంశాలపై నాయకులతో చర్చించి స్థానికంగా నెలకొన్న పరిస్థితులను సమీక్షించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కారానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బండి రమేష్ తెలిపారు. ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గాయత్రి నగర్ విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్తాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్యం, రాఘవేంద్రరావు, కనకయ్య, విట్టల్ రెడ్డి, ఇంద్ర సింగ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఎంటి శాతవాహన నగర్‌లో నూతన దుకాణాలు, వసతి గృహం ప్రారంభం

### ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం శంషిగూడ , హైదర్ నగర్ విభాగం పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన దుకాణాలు, సిబ్బంది వసతి గృహాన్ని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆయనతో పాటు మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాస రావు, ఉప్పలపాటి శ్రీకాంత్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ హెచ్ఎంటి శాతవాహన నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన దుకాణాలు, సిబ్బంది వసతి గృహాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని, సిబ్బందికి వసతి కల్పించడం గొప్ప విషయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి శాతవాహన నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి. రత్న ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం. బాబు రావు, ప్రధాన కార్యదర్శి ఎం. యాది రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులు వి. వెంకట రావు , ఎస్. రామనాథం తో పాటు హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు, ఉమా మహేశ్వర ఆలయ కమిటీ సభ్యులు , కాలనీ వాసులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608